**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**
**Telangana State Committee**
M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com

తేది: 24.06.2021

# మరియమ్మ కుటుంబానికి న్యాయం చేయాలి
# పోలీసులపై హత్య కేసు నమోదు చేయాలి

మరియమ్మపై పోలీసుల ప్రవర్తన అమానుషంగా ఉంది. వారు పెట్టిన చిత్రహింసలకే మరియమ్మ మరణించినందున హత్య కేసు (కస్టోడియన్ హత్య)గా పరిగణించి బాధ్యులను అరెస్టు చేయాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

మరియమ్మ ఖమ్మం జిల్లా నుండి వచ్చి యాదాద్రి భువనగిరి జిల్లాలోని అడ్డగూడూరు మండల కేంద్రంలోని చర్చి ఫాదర్ వద్ద పనిచేస్తూ తన పిల్లలను సాకుతున్నది. చర్చి ఫాదర్ పర్మిషన్‌తోనే మరియమ్మ తన గ్రామానికి వెళ్ళింది. ఆ తర్వాత రెండు లక్షలు రూపాయలు మరియమ్మ దొంగిలించారని ఫాదర్ కేసుపెట్టడంతో పోలీస్ స్టేషన్‌లో పోలీసులు ఆమెను అక్రమంగా నిర్బంధించి చిత్రహింసలకు గురిచేసారు. అడ్డం వచ్చిన కొడుకును కూడా కొట్టారు. స్పృహ కోల్పోయిన మరియమ్మకు వైద్యం అందించేలోపు భువనగిరి జిల్లా హాస్పిటల్‌లో చనిపోయింది. దీనిపై పోలీసుల అధికారులు ప్రాథమిక విచారణ చేసి ఎస్ఐ, కానిస్టేబుల్స్‌ను సస్పెండ్ చేసి చేతులు దులుపుకోవడంతోనే సరిపోదు.

మరియమ్మ పోలీస్ దెబ్బల వల్లే మరణించినందున హత్య కేసుగా నమోదు చేయాలి. బాధిత కుటుంబానికి దళితుల హత్య జరిగిన సందర్భంలో ఉన్న పరిహారం మరియు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పోలీస్ ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. పోలీస్‌లపై ప్రజలకు విశ్వాసం కలిగే విధంగా ఉండాలి తప్ప ప్రజాకంటంకులుగా మారరాదని సీపీఐ(ఎం) కోరుతున్నది.

**(తమ్మినేని వీరభద్రం)**
**రాష్ట్ర కార్యదర్శి**